# మానసిక పరివర్తన పట్ల విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు మానసిక పరివర్తనపై అవగాహన కార్యక్రమం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21 (కెఎన్‌ఎన్) : కొండాపూర్ విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థినీలు మంగళవారం అవుషాపూర్ గ్రామంలోని పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు మానసిక పరివర్తన పై శిక్షణను నిర్వహించారు. ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పిస్తూ జ్ఞాన సముపార్జనపై ఏ విధంగా కృషి చేయాలనే అంశాలపై శిక్షణను ఇచ్చారు. వ్యక్తిత్వ వికాసం పై శిక్షకులు మరియు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొంగరి శ్యామ్‌సుందర్ పిల్లల భవిష్యత్తు గురించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ విజ్ఞాన్ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థిలు తమ గ్రామాన్ని ఎంపిక చేసుకొని సేవాకార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మరోసారి తమ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని తమ పాలక వర్గం తరపున పూర్తి సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వై. సుదర్శన్‌రెడ్డి, ఎంపిటీసీ కె. గోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, వార్డు సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధాకర్‌రావు, ఎన్‌ఎస్ ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

Students of Vignan Institue of management and Technology for Women. Organised a Personality development for students.

Vignan's Institute of Management & Technology For Women, Kondapur (V), Ghatkesar (M), Medchal-Malkajgiri (Dt), Pin-501301, T.S.

PRINCIPAL
Vignan's Institute of Management & Technology
Kondapur (V), Ghatkesar (M), Medchal-Malkajgiri
Telangana State